1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

సోమవారం | ఏప్రిల్ 22, 2024 | www.navatelangana.com

ఎన్నికల ప్రచారం ప్రారంభం



నవతెలంగాణ- బాలానగర్

నవాబ్ పేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి ,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ప్రారంభించారు. వచ్చే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన అభ్యర్థి వంశీచంద్ రెడ్డి ..పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు గ్రామాల అభివృద్ధికి పునాదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.దేశంలో పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని నవాబ్ పేట్ మండలంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా తీగలపల్లి, కాకర్ల పాడ్,కుచూర్, ఇప్పాటూర్, లోకిరేవ్, కిషన్ గూడ గ్రామాలలో పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి . ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి పర్యటించి ప్రచారం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా నవపేట్ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

23 న కవి సమ్మేళనం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 23న తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించబడునని ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ ఖాజామైనద్దీన్ కొప్పోలు యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రం మెట్టుగడ్డలో గల లుంబిని పాఠశాలలో మంగళవారం ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి,వక్తగా పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగం కుమారస్వామి, ఆత్మీయ అతిథిగా కే.లక్ష్మణ్ గౌడ్, కే పద్మావతి, అబ్దుల్ ఖాదర్ తదితర ప్రముఖులు పాల్గొంటారని వారు పేర్కొన్నారు. కవయిత్రులు కవులు కవితా హృదయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయం వంతం చేయాలని వారు కోరారు.

పట్టు బిగిస్తున్న కాంగ్రెస్

- గ్రాఫ్ పడిపోయిన టీఆర్ఎస్
- చతికిలబడిన బీజేపీ
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి సుడిగాలి పర్యటన
- బిజినపల్లిలో సీఎం భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
- హామీలు అమలు చేస్తే ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతు



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పట్టు బిగిస్తోంది. శాసనసభ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్ పార్లమెంటు లోను విజయం సాధించాలని దిశగా పావులు కదుపుతున్నారు. బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోగా బీజేపీ చతికిలబడింది. మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే నాలుగు సార్లు పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంటుపై దృష్టి సారించారు. ఈనెల 23న నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు ఏర్పాటును చేస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా కలిసి కాంగ్రెస్‌కు మద్దతును కూడ గడుతున్నారు. యువజన నాయకులు యువజన సమ్మేళనాలు జరుపుతూ... ప్రజల్లోకి వెళ్తున్నారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్ నగర్ శాసనసభ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించింది.ఉమ్మడి జిల్లాలో రెండు స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ముందుకు కదులుతున్నారు. అయితే శాసనసభ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు 500 లోపు మెజార్టీతోనే గెలిచారు. ఒక అచ్చంపేటలోనే 50 వేల మెజార్టీ సాధించారు. అదే ఉత్సాహంతో పార్లమెంట్ ఎన్నికల్లోను విజయం కోసం కార్యకర్తలను సమయతం చేస్తున్నారు. నాగర్ కర్నూల్ లో ఏడు శాసనసభ నియోజకవర్గాలలో ఐదు స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటే బీఆర్ఎస్ రెండు స్థానాలను దక్కించుకుంది. మహబూబ్ నగర్ లో మాత్రం ఏడు స్థానాలకు మొత్తం క్లీన్‌స్వీప్ చేశారు. అయితే ఉమ్మడి జిల్లాలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఓటమి పాలయ్యే అవకాశాలు ఉన్నాయని సామాజిక వర్గాలుగా అందరిని కూడగట్టుకుని ముందుకు కదులుతున్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన 3.50 లక్షల ఓట్ల ఉంటాయి. మీ ఓట్లు ఏ ఒక్క పార్టీకి మెజార్టీగా పడే అవకాశాలు లేవు. ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బీజేపీకి మద్దతు పలుకుతున్నారు. ఈ దిశలో బీజేపీ ఏబీసీడీ వర్గీకరణకు కట్టుబడి ఉందని నమ్మబల్కుతూ ఓట్ల ను అడిగే ప్రయత్నం చేస్తున్నారు. ఇక బీఆర్ఎస్ సైతం మాదిగల ఆత్మీయ సమ్మేళనం పేరుతో సమావేశాలు ఏర్పాటు చేసి బి ఆర్ ఎస్ ఓటేసేల ప్రచారం నిర్వహిస్తున్నారు. జాతీయ కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న మల్లు రవి మాల సామాజిక వర్గానికి చెందినవారు. మాదిగల ఓట్లు రా పట్టడానికి ఎమ్మార్పీఎస్ ఆర్పీర్ బావ నాయకులలో ఒకరైన సతీష్ మాదిగను రంగంలోకి దించారు. రవి భార్య సైతం మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు కావడం చేత మాదిగలను ఓటు బ్యాంకుగా మార్చుకోవడానికి చేస్తున్నారు. ఇక డిఎస్పి నుండి మాజీ ఎంపీ మంద జగన్నాథం సైతం పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే మూడు లక్షల 50 వేల మాదిగల ఓట్లు నలుగురు ఎంపీలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఎవరికి ఏ మేరకు అధికంగా పడతాయో తెలియక పార్టీలు తలలు పట్టుకుంటున్నారు.



మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సీ డబ్ల్యూ సీ మెంబర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి పోటీ పడుతున్నారు. ఇతనికి మైనార్టీలు ముదిరాజులు గౌడ్స్ లౌకికవాదులు మద్దతు సంపూర్ణంగా ఉంది. బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న డీకే అరుణ కు రోజు రోజుకు ఆదరణ తగ్గుతుంది. ఇప్పటికే పలువురు నాయకులు రాజీనామా చేసి ఇతర పార్టీలలో చేరారు. డీకే అరుణ గట్టి పోటీ వస్తుంది అనే ప్రచారం జరుగుతున్నప్పటికీ వాస్తవంగా ఆమె మూడో స్థానంలో ఉండే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా గత ఎంపీ ఎన్నికల్లో గెలిచిన మన్నె శ్రీనివాస్ రెడ్డి మరోసారి బీఆర్ ఎస్ నుండి రంగంలోకి దిగుతున్నారు. గత ఎన్నికల్లో గెలిచి ఈ ప్రాంత ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదనే విమర్శలు ఉన్నాయి. అందుకే లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీని బలపరచాల్సిన బాధ్యత విజ్ఞులుగా మనందరిపై ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





ఫైల్ ఫోటో..

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- ఎమ్మెల్యే సహకారంతో అందరినీ ఆదుకున్న వ్యక్తి అభిమన్యురెడ్డి



నవ తెలంగాణ -బాలానగర్

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి అని అభిమన్యు రెడ్డి, యువసేన సభ్యులు వెంకటయ్య గౌడ్ అన్నారు. గత పది సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయాంలోనే అభిమన్యు రెడ్డి ట్రస్టో మా పేద మందికి సహాయ సహకారాలు అందించిన వ్యక్తి అభిమానులు రెడ్డిలని అభిమన్ రెడ్డి యువసేన సభ్యులు వెంకటయ్య గౌడ్ అన్నారు. ఆదివారం సాయంత్రం పెద్దయపల్లి శివారులో గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత దూషణలు వద్దు అభివృద్ధికి సహకరించండి కాంగ్రెస్ పార్టీ వచ్చి నాలుగు నెలలు కాకముందే ఎంపీ ఎలక్షన్లకు సహకరించేది వై వెంచర్ల పైన నిఘా పెట్టడం ఏమిటని వారు అన్నారు. కరోనా సమయంలో రాజాపూర్. బాలానగర్ మండల పేద ప్రజలకు పంపిణీ చేసిన ఏకైక వ్యక్తి అభిమన్ రెడ్డి అని వారు గుర్తు చేశారు.వ్యక్తిగత దూషణలు వద్దు అభివృద్ధికి సహకరించండి మేము కూడా మీకు సహకరిస్తాము రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య యాదవ్ వ్యక్తిగత దూషణలు చేసినందువలన ఈ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన స్మశాన వాటిక కూల్చివేయటం ఎస్టసి రద్దు చేయడం లాంటివి జరగాలే కానీ వ్యక్తిగత దూషణలు చేసుకోవద్దని అన్నారు.ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఇసుక మాఫియా బెల్ట్ షాపులు రద్దు చేస్తానని చెప్పిన గాని ఏదేచ్ఛగా గల్లీ గల్లీలో కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ లేదు.విలేకరుల సమావే లో బంగారు వెంకటేష్ ఎంపీటీసీలు సర్పంచులు మంజునాయక్ గోపి నాయక్, గిరి సూపర్, ప్రకాష్ ,వెంకటయ్య గౌడ్, హల్లే శ్రీనివాస్ పలువురు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

వ్యక్తిపై ఆరుగురి దాడి..



నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం ఉదయం ఒక వ్యక్తిపై ఆరుగురు కర్రలతో దాడి చేసి అత్యాయత్నానికి ప్రయత్నించిన సంఘటన వెలుగులోకి వచ్చింది, బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం... పెబ్బేరు మున్సి పాలిటీ కేంద్రానికి చెందిన గుండ్రాతి నరసింహ గౌడ్ అనే వ్యక్తి ఆదివారం తెల్లవారుజామున తన పశువుల కొట్టం వద్దకి నడుచుకుంటూ వెళుతుండగా వనపర్తి వెళ్లే రహదారి జూరాల కాల్వ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు నంబర్ ఫ్లేట్ లేని కారులో నుంచి నలుగురు ,నంబర్ ఫ్లేట్ లేని పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు మొత్తం ఆరుగురు ఆయనపై కట్టెలతో దాడి చేసి అత్యాయత్నాన్ని ప్రయత్నించినట్టు బాధితుడు నరసింహ గౌడ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు,,కట్టెలతో దాడి చేయడంతో తలకు తీవ్రమైన గాయమై రక్తస్రావం అయిందని తెలిపారు, వారి బారి నుండి తప్పించుకోవడానికి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావడంతో వారు పారిపోయినట్టు తెలిపారు, వనపర్తి ఆస్పత్రికి వెళ్లి తలకు గాయమైన చోట దాదాపు 20 కుట్లు వేయించుకున్నట్లు తెలిపారు.అయితే దాడికి గల కారణాలు గత కొంతకాలంగా వారి దాయాదుల తో ఆస్తి తగాదాలు కోర్టులో ఉండడంతో వారు చేయించిన పనే అయి ఉంటుందని భావిస్తూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్సై సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు, అయితే ఏ సెక్షన్లపై కేసు నమోదు చేశామని విషయాన్ని ఎస్సై వెల్లడించలేదు.

మృతుని కుటుంబానికి అండగా ధ్యాప నిఖిల్ రెడ్డి..

- కాంగ్రెస్ మండల నాయకులు.

నవ తెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలో అనారోగ్యంతో అర్ధాంతరంగా మృతి చెందిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి అండగా నిలబడుతున్నారని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం ఊర్కొండ మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన ఆరంపల్లి అభిలాష్ (25) ఆకస్మికంగా మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాటం పెంటయ్య, నాయకులు యెన్నం లోహిత్ రెడ్డి, తల్లోజు జీవనా చారి, సమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల యాదగిరి, ఇటిక్యాల యాదయ్య, గోవిందు జంగిలి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను విమర్శించే హక్కు నీకు లేదు

- మా ఎమ్మెల్యే చెప్పింది చేస్తాడు చేసి చూపిస్తాడు.
- ఎమ్మెల్యే పై సాటిగుంట మాటలు చెప్తే ఖబడ్దార్.
- బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్



నవతెలంగాణ - బాలానగర్

మా ఎమ్మెల్యే చెప్పింది చేస్తాడు చేసి చూపిస్తాడని,ఎమ్మెల్యే పై సాటిగుంట మాటలు చెప్తే ఖబడ్దారని,ఎమ్మెల్యేను విమర్శించే హక్కు నీకు లేదని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ అన్నారు. బాలానగర్ మండల కేంద్రంలో హిల్ పార్కులో విలేకరుల సమావేశంలో మూడు మండలాలకు చెందిన మండల అధ్యక్షులు టిఆర్ఎస్ కార్యకర్తలపై భావోద్వేదంత మాట్లాడారు. ఆదివారంమా ఎమ్మెల్యే ప్రజల మనిషి ప్రజల శ్రేయోభిలాషి కోసమే పాటుపడుతున్నాడని ఆయా మండలాధ్యక్షులు అన్నారు. అధికారులు ప్రభుత్వ భూమిని బైలైన్లో పేరు పట్టి ప్రభుత్వ భూములను మధ్య దళారులకు అమ్ముతున్నారని ఆ అధికారులపై తగు చర్యలు తీసుకోవడానికి ఎమ్మెల్యే యోచిస్తున్నారని వారు అన్నారు. భూ కబ్జాదారుల భరతం పట్టడానికి జడ్చర్ల .బాలానగర్. రాజాపూర్ మండలాలలో ప్రభుత్వ భూములను కాపాడేందుకే ఆయన యోచిస్తుంటే భూ బకాసురులు ఆయన చేసిన మంచి పనులను వారికి జీర్ణించుకోలేకపోతున్నారని వారు అన్నారు . చుక్కంపేట దొండపల్లిలో ఉన్న ఎస్సీ ఎస్టీ భూములు గతంలో ఇచ్చి ఇప్పుడు లాక్కొని అమ్ముకోవడానికి యోచిస్తున్నారని వారి భరతం పట్టడానికి ఈ పార్లమెంట్ ఎన్నికలు అయిపోవాలని వారన్నారు. బాలానగర్ మండల కేంద్రంలో 118 సర్వే నెంబర్లు గల భూమి చెరువు కాలువను పూడ్చి ప్లాట్లు చేయడానికి సన్నాహం చేస్తున్నారని ఇది ఎక్కడి న్యాయం అని వారు అన్నారు. స్మశానవాటిక కట్టే ముదు గ్రామ సర్పంచ్ అధికారులు తీర్మానం చేసిన తర్వాతనే స్మశాన వాటిక నిర్మిస్తారని వారు అన్నారు. నిర్మించిన మూడు నెలలకే ఎలా కూల్చివేస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పైన సాటిగోటి మాటలు చెప్తే ఖబర్దార్ అని మండలాల అధ్యక్షులు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య యాదవ. మిడ్జిల్ మండలాధ్యక్షుడు అల్వాల్ రెడ్డి మండల సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి .వెంకట్ రెడ్డి .వెంకట్ నాయక్ .రఫీక్ .ప్రతాప్ .నర్సింహారెడ్డి. మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య .హరి సింగ్ పలువురు విలేకరుల సమావేశంలో ఉన్నారు.

వేసవి క్రికెట్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి

- ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ కార్యదర్శి రాజశేఖర్
- క్రికెట్ అకాడమీ మైదానంలో శిక్షణా శిబిరం పారంభం



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి లోని నాగర్ కర్నూల్ క్రికెట్ అకాడమీ మైదానంలో నెలరోజుల పాటు నిర్వహించ నున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ఆదివారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యర్శి యం.రాజశేఖర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఈ ప్రాంత యువకులు సద్వినియోగం చేసుకొని క్రికెట్ రంగంలో రాణించాలని ఆయన కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలకుశిక్షణ ఇన్చార్జ్‌లుగా మొహమ్మద్ మోసిన్, సతీష్ లు ఉంటారని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను వెలికితీయాలన్న సంకల్పంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించి క్రికెట్ రంగంలో నిష్టాతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే వేసవి క్రికెట్ ఉచిత శిక్షణ శిబిరాలకు అనూహ్య స్పందన వస్తుందన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలో 97మంది యువకులు తమ పేర్లను నమోదు చేసుకొని శిక్షణ కోసం రావడం అభినందనీయమన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నెలరోజుల పాటు నిర్వహిస్తున్న క్రికెట్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ క్రీడా పట్ల మెలుకువలు నేర్చుకోవాలని మహమ్మద్ మోసిన్,సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు రామన్ గౌడ్ లతోపాటు శిక్షణ పొందే క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

బీసీ బిడ్డను ఓడించిన అరుణమ్మను ఓడించడమే నా లక్ష్యం

- బంగ్లా దందాల గురించి బీజేపీ శ్రేణులు ఆలోచించాలి
- గద్వాల జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్రంలోనే అత్యధికంగా బీసీలు వెనుకబడిన గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బీసీ బిసి ఆడబిడ్డకు టికెట్ ఇస్తే రాజకీయ పెత్తనం కోసం బీసీ మహిళలను ఓడించిన డీకే అరుణమ్మను ఓడించడమే నా లక్ష్యమని గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య అన్నారు.ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ డీకే అరుణమ్మ గద్వాల మూడుసార్లు ఎమ్మెల్యే మంత్రిగా పనిచేసిన నేటికీ అత్యధికంగా వెనుకబడిన ప్రాంతం మా గద్వాల అని ఆమె గుర్తు చేశారు. గట్టు ప్రాంతం నేటికీ అక్షరాస్యతలు రాష్ట్రంలోని వెనుకబడ్డ ప్రాంతం అన్నారు. అత్యధికంగా ఉన్న కురువగుల్లోలు బోయలను అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి బీసీ మహిళకు టికెట్ ఇస్తే బంగ్లా రాజకీయాలకు బలైపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానానికి బిజెపి తరఫున పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ నిజస్వరూపం ఈ ప్రాంత ప్రజలు తెలుసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గద్వాలలో వాళ్ళ కుటుంబాలకు గుట్టలు ఇసుక అన్ని రకాల వ్యాపారాలు చేసి పూర్తిగా దోచుకున్నారని ఆరోపించారు. పాలమూరులో ఉన్న ఇక్కడి వ్యాపారాల మీద పెత్తనం చేసి అక్రమ సంపాదన కోసమే వలస వచ్చిందని వారు అన్నారు. డీకే అరుణమ్మ తన వ్యాపార రాజకీయం కోసం ఎవరిని ఎదగనివ్వదని సంత పార్టీ వాళ్లకు కూడా వెన్నుపోటు పొడిచే గుణం ఆమెది అన్నారు.గత శాసనసభ ఎన్నికలలో నా ఓటమి కోసమే కేవలం 7000 ఓట్లు బిజెపి అభ్యర్థికి వచ్చిన అంటే ఒక్కసారి ప్రజలందరూ అర్థం చేసుకోవాలని కోరారు. ఈ ప్రాంతం నుంచి బీసీ బిడ్డగా శాంతి కుమార్ టికెట్ ఆశించిన బిజెపి పార్టీ ఎందుకు టికెట్ ఇవ్వలేదని వారు ప్రశ్నించారు. డీకే అరుణమ్మ పదేపదే రేవంత్ రెడ్డి చూడకుండా విమర్శిస్తున్నారని మాట్లాడడం చూస్తుంటే ఆమెకు ఇప్పుడు మహిళలు గుర్తుకొచ్చారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత శాసనసభ ఎన్నికల్లో ఒక బీసీ మహిళగా నేను పోటీ చేస్తే ఓడించినప్పుడు మహిళలు గుర్తుకు రాలేదా అని ఆమె ప్రశ్నించారు. మక్తల్ నియోజకవర్గం లో తన తమ్ముడి కోసం బీసీ బిడ్డను ఓడించడానికి ఎన్నో కుట్రలు చేసిందని వారు అన్నారు.కొత్త జిల్లా ఏర్పాటు అప్పుడు మక్తల్ ప్రాంతానికి గద్వాల జిల్లాలో కలపాలని ఒక ఆలోచన చేసి ఆ ప్రాంత ప్రజలు భయపడి 74 గంటలు బందు పాటించిన విషయం ఆమె గుర్తు చేశారు. తన తండ్రి నర్సిరెడ్డి హత్యకు కూడా డీకే అరుణమై కారణమన్నారు. మక్తల్ నారంపేట ప్రాంతాల్లో గీత కార్మికులను నిరంతరం వేధిస్తుంటే నక్సలైట్లు నర్సిరెడ్డిని హత్య చేశారని వారు అన్నారు.బీజేపీ తరఫున పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ రాజకీయ నిజస్వరూపం దండాల రాజకీయాల గురించి బిజెపి పార్టీ శ్రేణులు ఆలోచించాలని వెన్నుపోటు పొడిచే జేజమ్మకు సహకరించొద్దని ఆమె విజ్ఞప్తి చేసింది. పార్లమెంటు ఎన్నికల్లో ముగిసే వరకు ఇక్కడే ఉంటా డీకే అరుణమ్మ ఓటమి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది మధుసూదన్ బాబు, పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి, మీడియా సెల్ కన్వీనర్ సి జె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో జెడ్పీటీసీ

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని తిర్మలా యపల్లె గ్రామ బిఆర్ఎస్ నాయకులు గోపాల్ నాయుడు కుమారుడైన అంజనేయులు నాయు డు వివాహం ఆదివారం జరిగింది.ఈ వేడుకకు జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ మండల నాయ కులతో కలిసి హాజరయ్యారు.నూతన వధువరుడైన సరిత ఆంజనేయులు నాయుడిని ఆశీర్వదించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ ఆవుల బాలకృష్ణ, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్,అడ్వకేట్ కరుణాకర్,గ్రామ యువకులు పాల్గొన్నారు.



ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తలు తీసుకోండి

• జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్

నవతెలంగాణ వనపర్తి

అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ముందు జాగ్రత్తగా తీసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సూచనల మేరకు కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో పాటు, రైతులు సైతం అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా చూసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎప్పటిధాన్యాన్ని అప్పుడే కొనుగోలు చేయాలని ,కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే లారీల ద్వారా మిల్లులకు పంపించాలని సూచించారు.

మైత్రి ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ వ్యాపార సముదాయాన్ని ప్రారంభం

నవ తెలంగాణ- వనపర్తి



వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌరస్తా సమీపంలో చిట్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘుపతిరావు ఏర్పాటు చేసిన మైత్రి ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ వ్యాపార సము దాయాన్ని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, పాకనాటి కృష్ణయ్య, ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర, వనపర్తి కాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ నాయకుల, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించాలి..

• నిర్ణీత గడువులో సమాచారం దరఖాస్తు దారులకు సమాచారం అందజేయాలి...
• సామాజిక కార్యకర్త సంతోష్ కుమార్

నవతెలంగాణ వనపర్తి



భారతదేశమంతటా అక్టోబర్ 2005 లో ఏంతో ప్రతిష్టాత్మకంగా అమలులోకి వచ్చిన సమాచార హక్కు చట్టం -2005 ను పరిరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందని సామాజిక కార్యకర్త సంతోష్ కుమార్ అన్నారు.సమాచార హక్కు చట్టం యొక్క ప్రాథమిక లక్ష్యం పౌరులకు సాధికారత కల్పించడం, ప్రభుత్వ పనిలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం, అవినీతిని అరికట్టడం మరియు మన ప్రజాస్వామ్యాన్ని నిజమైన అర్థంలో ప్రజల కోసం పనిచేసేలా చేయడం, ప్రభుత్వ కార్యకలాపాల గురించి పౌరులకు తెలియజేయడానికి ఈ చట్టం ఒక అస్త్రమని ఆయన అన్నారు. నిబంధనల ప్రకారం జిల్లా లోని అన్ని ప్రభుత్వశాఖలు, కార్యాలయాల లో సమాచారహక్కు బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయడం తో పాటు నిర్ణీత గడువులో దరఖాస్తు దారులు అడిగిన సమాచారం ను ఇచ్చేలా అధికారులకు అవగాహన కల్పించాలి అయన అన్నారు. జిల్లాలో కొంతమంది అధికారులు తమ తమ కార్యాలయాల లొ అందుబాటులో ఉన్న సమాచారం ను ఇవ్వడానికి కూడ కాలయాపన చేస్తూ దరఖాస్తు దారులకు గందరగోళానికి గురి చేస్తూ స.హా చట్టము లక్ష్యాన్ని నీరుగార్చే విధంగా ప్రవర్తిస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా స.హా చట్టం నిబంధనలు పాటించని అధికారులపై గవర్నర్ కు ,రాష్ట్ర సమాచార కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని...జిల్లాలో గతం లో జరిగిన అవినీతి.. అక్రమాల ను సమాచార హక్కు చట్టం ద్వారా బయటకి తీసి ప్రజల ముందు ఉంచుతామని స.హా చట్టము లక్ష్యాన్ని కాపాడడానికి ముందుంటామని అయన అన్నారు.

నేడు బీఆర్ఎస్‌సమావేశం

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్ నందు నేడు సోమవారం మధ్యాహ్నం ఆత్మకూరు,అమర చింత మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆత్మకూరు ,అమరచింత ఉమ్మడి మండలాల అధ్యక్షులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి సమావేశానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అధ్యక్షత వహిస్తారని ఆత్మకూరు, అమరచింత మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ రమేష్ ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇట్టి సమావేశానికి పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్, మరియు మాజీ ఎమ్మెల్యేలు, మరియు ప్రజా ప్రతినిధులు హాజరవుతారని కావున టీఆర్ఎస్ కార్యకర్తలు అందరు విధిగా హాజరు కావాలని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గురుకులానికి తాండ విద్యార్థులు ఎంపిక

• ఉపాధ్యాయునికి అభినందనల వెల్లువ



నవతెలంగాణ మదనాపురం

మదనాపురం మండలం కొన్నూర్ తాండ ప్రాథమిక పాఠశాల నుండి ఏడుగురు బాల,బాలికలు గురుకులానికి ఎంపికైనట్లు గిరిజన వాసులు తెలిపారు.ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. 2016సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు పాఠశాల నుండి 76 సీట్లు సంపాదించారని కొనియాడారు.ఏకోపాధ్యాయుడైన మదన్ లాల్ చాలా మంది నిరుపేద విద్యార్థి,విద్యార్థినీలకు నాణ్యమైన విద్య అందించి మంచి విజయాలు సాధించడానికి ప్రోత్సాహం కల్పించారన్నారు.ఇలాంటి విజయాల పట్ల కృషి చేస్తున్న ఉపాధ్యాయుడు మదన్ లాల్ ని తల్లితండ్రులు అభినందించారు.ఈ సంవత్సరంలో ఎంపికైన సంగీత,శివ,చరణ్, సువర్ణ, సింధు,స్వాతి,శివాని గురుకుల పాఠశాలలో మంచిగా చదివి కొన్నూర్ తాండాకు మంచి పేరు తీసుకురావాలని తాండా వాసులు ఆకాంక్షించారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే.,



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామ పిఎసిఎస్ సింగల్ వుడ్ చైర్మన్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి కుమార్తె నిహారిక సంతోశ్ వివాహం ఆదివారం శంషాబాద్ లోని క్లాసిక్ కన్వెన్షన్ హాల్లో వివాహం ఘనంగా నిర్వహించారు. వివాహానికి మాజీ ఎమ్మెల్యే సత్యం రామ్మోహన్ రెడ్డి హాజరైనర్ వీరితోపాటు ఆత్మకూరు మండల ప్రజా ప్రతినిధులు మండల అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు కోటేశ్వర్ ఆత్మకూరు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, వీరేశలింగం, మున్సిపల్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు బాధ్యతలు

• అభినందించిన ఎమ్మెల్యే మెఘా రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు ఆదివారం పదవి బాధ్యతలను చేపట్టారు. మున్సిపాలిటీలో పదవీ బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. వనపర్తి మున్సిపల్ చైర్మన్ గా పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య లు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ప్రజల మన్ననలను పొందాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల ఎంపీపీ కిచ్చారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ పట్టణ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల ఆర్థిక కష్టాలు

• పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు
• సమయానికి రాని వేతనాలు



నవ తెలంగాణ- ఊట్కూర్

మండలంలో ప్రాథమిక పాఠశాలలో 28 ప్రాథమికోన్నత పాఠశాలలు 11 ఉన్నత పాఠశాలలు 8 ఒక కేజీబీవీ ఒక గురుకుల పాఠశాల ఉన్నాయి ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు 7221 మంది విద్యార్థులు చదువు కుంటున్నారు ఒక్కొక్క పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఇద్దరు ముగ్గురు చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారు మండలంలో దాదాపు 123 మంది కార్మికులు పనిచేస్తున్నారు కానీ వీరికి వంట బిల్లులు అలాగే ప్రతినెల గౌరవ వేతనం అందటం లేదని మూడు నెలలకు నాలుగు నెలలకు ఒకసారి రావడంతో ఇబ్బందికరంగా మారుతుందని వంట(కార్మికులు)నిర్వాహకుల లో వ్యక్తమవుతుంది మధ్యాహ్నం భోజనం పథకం లో భాగంగా ఒక పూట భోజనం అందిస్తున్నారు ప్రభుత్వం నుంచి ఉచితంగా బియ్యం సరఫరా అవుతున్నాయి కూరగాయలు గుడ్లు, నూనె పప్పులు వంట నిర్వాహకులే కొనుగోలు చేసి వంట





పండించి పెడుతున్నారు అయితే వారికి నెల నెల రావాల్సిన బిల్స్ సకాలంలో రావటం లేదని మూడు నెలల నాలుగు నెలలకు ఒకసారి బిల్లులు వస్తున్నాడంతో మధ్యాహ్న భోజనానికి కావాల్సిన కూరగాయలు పప్పు నూనె గుడ్లు, ఖాతా మీద కొనుగోలు చేస్తున్నారు బిల్లులు సకాలంలో రాకపోవటంతో దుకాణదారులు తీసుకుని వెళ్లిన సరుకుల డబ్బులు ఇవ్వాలని కోరుతున్నారని అలాంటప్పుడు ఇబ్బందికరంగా మారుతుందని వంట నిర్వాహకులు పేర్కొంటున్నారు

రావలసింది : రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే వేతనం జనవరి నెల వరకు కార్మికులకు అందినట్లు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే వేతనం డిసెంబర్ వరకు వచ్చినట్లు మండల విద్యాశాఖ వారి నుండి తెలుస్తుంది పిఎస్ .యుపిఎస్ పాఠశాలలకు జనవరి వరకు వంట బిల్స్ వచ్చినట్లు సమాచారం మిగిలిన నెలవి వంట బిల్స్ రాలేదు గుడ్ల బిల్స్ దాదాపు 8 నెలల నుండి రావాల్సి ఉందని సమాచారం ఇలా ఉంటే వంట నిర్వాహకులకు ఇబ్బందులు తప్పటలేదని

ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలుపేదం చేయాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు తాజాగా వండిన మధ్యాహ్నం భోజనం అల్పాహారం అందిస్తున్నారు. కేంద్ర రాష్ట్రల భాగ్యస్వామ్యంతో మధ్యాహ్నం భోజనం కొనసాగుతుంది. పిల్లలకు సకాలంలో మధ్యాహ్నం భోజనం వండించి పెడుతున్న కూడా తమకు రావలసిన కూరగాయల గుడ్లు బిల్స్ అలాగే వంట చేసిన నెల నెల కు వచ్చే వేతనం బిల్ సకాలంలో అందక ఇబ్బందికరంగా మారుతుందన్నారు. అయినా కూడా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నం పెడుతున్నామని వంట నిర్వాహకులు పేర్కొంటున్నారు.

నిర్వాహకులు వాపోతున్నారు మండల విద్యాశాఖ వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మధ్యాహ్నం భోజనం వంట బిల్స్ కార్మికుల వేతనం బిల్లులు పై అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెల వంట బిల్లులు ప్రతినెల కార్మికులకు వేతనం వచ్చేటట్లు చూడాలని పెండింగ్ లోఉన్న బిల్స్ వెంటనే పాఠశాలల సెలవులో పు విడుదల చేయాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు

ఇచ్చిన హామీ ప్రకారం వేతనం ఇవ్వాలి

మధ్యన భోజనం కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పదివేల వేతనం ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ నారాయణ డిమాండ్ చేశారు కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కాటన్ బట్టలు యూనిఫామ్ ప్రమాద భీమా పిఎఫ్ ఈఎస్ఐ 25 సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు

నారాయణ ,సీఐటీయూ మండల కన్వీనర్


ఉపాధి హామీ కార్మికులకు వసతులు కరువు

గత కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి మీ పథకం ప్రవేశపెట్టింది ఈ పథకంలో పనిచేసే కూలీలకు పని ప్రదేశంలో కనిస సౌక్యరాలు కల్పించాలి. ప్రస్తుతం మండలంలో ఆచరణలో నోచుకోవటం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికుల సమస్యలను తీర్చాలని వారు కోరారు.

• సంవత్సరాల తరబడి సరఫరా కాని వైనం
• ప్రథమ చికిత్స కిట్లు,టెంట్లు ఏవి..







నవ తెలంగాణ -ఊట్కూర్

ఊట్కూర్ మండలంలో దాదాపు గత 13 సంవత్సరాల క్రితం కూలీలకు ఉపయోగించే పరికరాలు గుణపం పారా తదితర పనిముట్లను పంపిణీ చేసేవారు పని ప్రదేశంలో కూలీలకు ఎండ తగలకుండా ఉండేందుకు (ధర్పల్లిన్) టెంట్లు ప్రథమ చికిత్స కిట్లు పంపిణీ చేసేవారు ప్రస్తుతం అవి ఏవి కనిపించడం లేదు

టెంట్లు ఏవి..

వేసవి దృష్టిలో ఉంచుకొని ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో పని ప్రదేశంలో టర్పలిన్ (టెంట్) ఏర్పాటు చేసుకొని పనిచేసే వారు ఎండ ఎక్కువ ఉంటే టెంట్ లో కొంతసేపు కూర్చుని అలాగే భోజనం చేసేవారు ప్రస్తుతం ఆ సదుపాయం లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారు ఎండొచ్చిన వానొచ్చిన పని ప్రదేశంలో కూలీలు తలదాచుకోవటం కష్టమవుతుందని వాపోతున్నారు మరో పక్క మండలంలో అక్కడక్కడ పని ప్రదేశంలో ఆకులతో టెంట్ మాదిరిగా వేస్తున్నారు ప్రభుత్వం నుండి టెంట్లు (టర్పిలియన్)మాత్రం ఇంతవరకు పంపిణీ కాలేదని కూలీలు ఉపాధి పనులు చేయించేవారు పేర్కొంటున్నారు

జడ లేని ప్రథమ చికిత్స కిట్లు

ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో ప్రమాదవ శక్తి గాయలైతే ప్రథమ చికిత్స చేసేందుకు మెడికల్ కిట్లు గతంలో అందజేసేవారు గత 13 సంవత్సరాల క్రితం అందజేసినవే అని ఇప్పుడు ఎక్కడ కనిపించడం లేదు ప్రస్తుతం ప్రభుత్వం నుండి మెడికల్ కిట్ లు సరఫరా లేదని తెలుస్తుంది పని ప్రదేశంలో ప్రమాదవశత్తు గాయాలయితే ప్రభుత్వ ఆసుపత్రి లో లేదా ప్రైవేట్ వైద్యుల దగ్గర వైద్యం చేసుకుంటున్నారని వినిపిస్తుంది.

ప్రథమ చికిత్స కిట్లు సరఫరా కాలేదు

ప్రభుత్వం నుండి ఇప్పటివరకు టెంట్ లు ప్రథమ చికిత్స కిట్లు సరఫరా కాలేదని పని ప్రదేశంలో అవసరం ఉన్న దగ్గర టెంట్ మాదిరిగా కట్టెలు పాతి ఆకులు వేసి ఏర్పాటు చేయించడం జరుగుతుందని ఉపాధి పనులను చేపించేవారు స్వయంగా ప్రథమ చికిత్స కిట్లు తెచ్చుకుంటున్నారన్నారు మరో పక్క గ్రామపంచాయతీ ద్వారా ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు

మహిపాల్ రెడ్డి , ఈసీ

చెత్తబండి కోసం ఎదురుచూపు

• వేలాపాల పాటించని మున్సి పాలిటి వార్డ్/కార్మిక సిబ్బంది
• ఇష్టారాజంగా చెత్తబండి
• కొలాయి నీళ్లకు టైమే లేదు
• పట్టించుకోని వార్డు కౌన్సిలర్లు
• తగు చర్యలకై మున్సిపల్ కమిషనర్‌కు ప్రజల వేడుకలు



నవతెలంగాణ-నాగర్ కర్నూల్

పట్టణంలోని మున్సిపాలిటీ వార్డులలో పాలక కౌన్సిలర్లు/వార్డు మెంబర్ల, అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన లేకపోవడంతో ప్రజలు అనేక సమస్యలకు గురవుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో చెత్త ఎత్తుకు పోయే చెత్తబండి ఎప్పుడొస్తుందోనని ప్రజల ఎదురుచూపులకు.. హద్దే లేకుండా అయిపోయింది. 2,3 నెలలకు ముందు మున్సిపాలిటీ చెత్త బండి కార్మికులు మూడు రోజులకు ఒకసారి క్రమం తప్పక వచ్చి, చెత్తను తీసుక పోయేవారు. ఈ మధ్య చెత్త బండి డ్రైవర్ మారడంతో, ప్రస్తుత సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా 4 నుండి 6 రోజులకు ఒకసారి వస్తూ.., అదీ.. మైకునుండి 'చెత్త బండి వచ్చింది చెత్త వేయండి' అనే పాటతో కాకుండా, వెహికల్ హార్న్ తో వస్తుండడంతో ప్రజలు గుర్తించుకోవడంలో అయోమయానికి గురవుతున్నారు. మైకు పాట శబ్దం పెట్టుకుని రండి అని ఎన్నిసార్లు చెప్పినా.. పాడై పోయిందని, రిపేరులో ఉందని చెపుతున్నారు. కొన్ని రోజుల నుండి చెత్త కోసం ట్రాక్టర్ బండి రావడం మొదలైంది. ఇండ్లలోని కొంతమందికి ఆ ట్రాక్టర్ శబ్దం సరిగా వినపడక చెత్తవేయలేకపోతున్నారు.

అలాంటి కొందరు రాత్రి వేళలో తమ చెత్తను ప్రధాన రోడ్డుకు పక్కన పారబోస్తున్నారు. పై విధంగా చేతకాని కొందరు తమ చెత్తను ఇండ్లలో అట్లాగే దాచుకోవడంతో, ఆ పరిసరమంతా తిని పడేసిన మాంసము, గుడ్ల పొట్టు, నిన్నటి రోజున మిగిలిపోయిన అన్నం కూరలతో మురిగి దుర్గంధపు చెడువాసనకు ఈగలు దోమలు ఎలకలు పందికొక్కులు దరిచేరి, తద్వారా ప్రజలకు రోగాలు అంటుకొని, దవఖానల చుట్టూ తిరుగుతున్నారు. కొళాయి, మిషన్ భగీరథ నీళ్ల వచ్చే సమయము ఇదీ..అని కచ్చితంగా మాత్రం చెప్పలేము. ఎందుకంటే ఒకరోజు ఏకువజామున, మరో రోజు ఉదయం 6 గంటలకు, 8 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు, 3 గంటలకు,5 గంటలకు రాత్రి 9 గంటలకు ఇలా... వారి వీలును బట్టి లైన్ కు విడుస్తారు. సమయ పాలన లేకపోవడంతో డ్యూటీలకు వెళ్లే వారికి, సొంత పనులు చూసుకోను వెళ్లేవారికి నీళ్ల పట్టుకోవడం వీలు కుదరక బట్టలు స్నానాలు శుభ్రం చేసుకోవడానికి నీళ్ల లేకబు ఇబ్బందులకు గురవు తున్నారు. ఇప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు పై సమస్యలపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ సందర్భంగా కోరారు.

నీటి కోసం ప్రజల అవస్థలు

• బోరింగు లకు బాట పట్టిన ప్రజలు...
• సర్పంచులున్నంత వరకే సరైన పాలన
• పట్టించుకోని అధికారులు...
• అలసత్వం వహిస్తున్న పాలకులు



నవతెలంగాణ - మదనాపురం

అసలే ఎండాకాలం తాగడానికి గుక్కెడు మంచి నీళ్ళు లేకుంటే ప్రజలు ఏమవుతారోననే ఆలోచన అధికారులకు లేకుండా పోతోందని ఆయాగ్రామాల ప్రజలు పలు విమర్శలు గుప్పిస్తున్నారు. సర్పంచులు పదవిలో ఉన్నంత కాలం గ్రామాల అభివృద్ధి మంచిగా ఉంటే, ఆ తరు వాత పద్ధతి తప్పిందంటున్నారు. జిల్లా అధికారులు ఆ పూటకు వచ్చి పర్యవేక్షణ చేస్తారు కానీ ప్రజల అవసరాపై కనీసం కనికరం కూడా మోప



రంటున్నారు. స్థానిక అధికార పార్టీ నాయకుల అవగాహన రాహిత్యం వల్లే నేడు మండల చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడిందని ఆరోపిస్తున్నారు. మొదలైన నీటి కష్టాల వల్ల ప్రజలు భగీరథ నీళ్ళు రావడం లేదని చేతి పంపుల బోరింగుల దగ్గరికి వెళ్ళి పదేండ్ల ముందు వైఖరిని గుర్తు చేస్తున్నట్లు ఉందని ఎద్దేవా చేస్తున్నారు. చుట్టూ వాగులు ఉన్న దుప్పల్లిలోనే నీటి పరిస్తితి ఇలా ఉంటే మిగతా గ్రామాలలో ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని వెల్లడి స్తున్నారు. గ్రామాల స్వచ్ఛతకు పాటు పడాలని ఉన్నత అధికారులు స్థానిక అధికారులకు చెప్తే.. ఆ పూటకు వైభవం చేసినట్లుగా పట్టించుకొని అబివృద్దిని గాలికి వదిలేస్తున్నారని సూచిస్తున్నారు.డ్రైనేజీల నుండి తీసిన చెత్తను రోడ్లపైనే వేస్తూ,మంచి నీటి అవసరతను చూడకుండా,శానిటేషన్ పాటించకుండా ఉంటున్న స్థానిక అధికారుల తీరుపై ఉన్నత అధికారులు పరిశీలన చేయకుంటే ప్రజా పాలన కుంటుపడటం ఖాయమంటున్నారు.



అధిక మెజార్టీతో మల్లు రవిని గెలిపించుకుందాం

- మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండలంలో గోపులాపూర్, జటప్రోల్, కొండూరు, పెంట్లవెల్లి గ్రామాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలు తెలుసుకుని గ్రామ అభివృద్ధికి, గ్రామాలను ఉండేటటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఈ లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నటువంటి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఢిల్లీకి పంపాలని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసుకొని భావి భారత అభివృద్ధికి మనందరం సహకరించాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రాకూడదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్, పెంట్లవెల్లి మండల మాజీ సర్పంచ్ కోట్ల సురేందర్, సర్పంచ్ సువర్ణ రామన్ గౌడ్, ఎంపీటీసీ శేషు, సింగిల్ విండో చైర్మన్ ఖాజా మైనద్దీన్, మాజీ కో-ఆప్షన్ నెంబర్ గౌస్, వార్డు నెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.

తోరణాలు తొలగించిన వారిపై కేసు నమోదు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ బిజినపల్లి మండలం ఖానాపూర్‌లో అంబేద్కర్ ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని నీలి జెండాలు అంబేద్కర్ విగ్రహం చుట్టూ కట్టడం జరిగింది. గ్రామంలో మతతత్వవాదులు సాయికుమార్, పద్మ, శివ, బోన్నమోని, శ్రీకాంత్, మల్లేష్, బాలకృష్ణ, పద్మ, గిరిబాబు, తోరణాలు తొలగించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉండకూడదని జయంతి మూయించకుండానే రాత్రికి రాత్రి తీసేసి హనుమాన్ జండాలు కట్టడం జరిగింది సరైనవి కాదన్నారు. ఖానాపూర్‌లో నేటికి కుల వివక్షత అంటరానితనం నేటికీ కొనసాగుతుందని, మండలస్థాయి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వెంకటయ్య, రాంబాబు, కృష్ణ, చంద్రయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఈ పార్టీల జెండాలు వేరైనా ఎజెండాలు ఒక్కటే

- బీఎంపీ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం విజయ్

తాడూరు : మండల కేంద్రంలో బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో బహుజన్ ముక్తి పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం విజయ్ గల్లిగల్లి తిరుగుతూ 'మంచం' గుర్తుకు ఓటును అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీలో ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం రావాలంటే పేద, మధ్య తరగతి శ్రామిక ప్రజలు ఒక్కటై 'మంచం' గుర్తుకు ఓటు వేసి బహుజన్ ముక్తి పార్టీ ద్వారా రాజ్యాధికారంలోకి రావాలని కోరారు. ఈ దోపిడీ అగ్రవర్ణ పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ మూడు పార్టీల జెండాలు వేరైనా ఎజెండా ఒక్కటే వీటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ పార్టీలు రాజకీయాలను ఓ వ్యాపారం సంస్థలుగా మార్చారన్నారు. ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా స్వతంత్రంగా ఆలోచించి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో గడ్డం వెంకటస్వామి, వడ్డేమాన్ పెద్ద నాగయ్య, ఎర్రోళ్ల స్వామి, పాపగాళ్ళ బుచ్చయ్య పాల్గొన్నారు.

వాళ్లు గుంతలో పడి వ్యక్తి మృతి





బిజినేపల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుడు కరిగెళ్ళ రామచంద్రయ్య(56) ఆదివారం వాలుగుంతలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ప్రతిరోజు విధులకు హాజరైతూ నీళ్లను వదలడానికి ఇంటి నుండి వేకువజామునే బయలుదేరాడు. ఆ క్రమంలో 1వ వార్డు కాలనీలో నీటిని వదులుటకు మెల్లగా ప్రమాదవశాత్తున వాలుగుంతలో పడి చనిపోయాడు. విషయం స్థానికులు గుర్తించి కుటుంబాలకి తెలిపారు. ఇతను గత పదేళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో వాటర్ మాన్ విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరూ కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఇది తెలుసుకొని స్థానిక పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు.

పుస్తకావిష్కరణలో ప్రజాసంఘాల నాయకులు

కల్వకుర్తి : కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సార్ అలుపెరుగని పోరాట యోధుడు ప్రవీణ్ పుర్కయస్తా పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఏపీ మల్లయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు, మండల అధ్యక్షులు పాండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీర్ పుర్కయస్తాను 8 నెలల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం అక్రమంగా జైల్లో పెట్టిందన్నారు. ప్రజాస్వామ్య వాదులపై రాజా ద్రోహం లాంటి కేసులు నమోదు చేసి స్వేచ్ఛను హరిస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీ ప్రొఫెసర్ సాయిబాబాను సైతం నరేంద్ర మోడీ ప్రభుత్వం 90 రోజులు జైలులో పెట్టి ఇబ్బందులకు గురిచేసారన్నారు. 1975లో జేఎన్‌యూ యూనివెర్ సిటీలో సీతారాం ఏచూరి ని ఇలాగే అకారణంగా అరెస్టు చేసి జైలులో పెట్టారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం దమన కాండను ప్రజాస్వామ్య వాదులందరూ తీవ్రంగా ఖండించా లన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడిద్దాం.. దేశాన్ని, రాజ్యాంగాన్ని గెలిపిద్దాం : ఏఐటీయూసీ

నవతెలంగాణ - ఉప్పునుంతల



29 కార్మిక చట్టాల పునరుద్ధరణకై బీజేపీని ఓడిద్దాం దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజలను రక్షించుకుందామని ఏఐటీ యూసీ పిలుపుమేరకు మే 1న 138వ మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించుకుందామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉప్పునుంతల మండలంలోని లక్ష్మాపూర్‌లో మేడే దినోత్సవానికి సంబంధించిన గోడపత్రికను కార్మికులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో 1886 మే 1న సమ్మె చేయాలని ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య సోష లిస్ట్, కార్మిక సంఘాల నిర్ణయంతో కదం తొక్కి నిరసన ప్రదర్శనలు చేస్తున్నప్పుడు పెట్టుబడిదారులు వారి గుండాలు పోలీసులతో కాల్పులు జరిపించి రక్తపు మడుగులను కళ్ల చూశారు. ఆ పోరాటానికి అమెరికా ప్రభుత్వమే దిగివచ్చి మేడే రోజు మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా భారతదేశంలో పెట్టుబడిదారుల పాలన అంతం చేసి ఎర్రకోటపై ఎర్ర జెండాను ఎగురవేయటమే కార్మిక వర్గం యొక్క ప్రధాన కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో కేఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చినపాక శ్రీనివాసులు, వెంకటేష్, కృష్ణయ్య, బండారు బాలయ్య, వడ్డే ఈశ్వరయ్య, నారాయణ పాల్గొన్నారు.

ఎండలు బాబోయ్ ఎండలు

- 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు
- తల్లడిల్లిపోతున్న జనం
- పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం
- ప్రాణాంతకం... వడగాలులు





నవతెలంగాణ - తిమ్మాజిపేట

వేసవి కావడంతో ఎండలు మండుతున్నాయి. భానుడు తన ప్రతాపాన్ని చూపుతూ 40 డిగ్రీల ఉష్ణోగ్రతతో బెంబెలెత్తిస్తున్నాడు. దీంతో ప్రజలు జ్యూస్ సెంటర్లు, శీతలపానీయాల వైపు పరుగులు పెడుతున్నారు. ఎండకు బయటకు వెళ్లాల్సి వస్తే ప్రత్యామ్నాయంగా గోడుగులు, స్కార్ఫులు కర్చీఫ్‌లు వాడాలని వైద్యులు సూచిస్తున్నారు.

సూర్యోదయం కాగానే ఎండ ప్రభావం కనిపిస్తుంది. ఉదయం 8గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వడదెబ్బకు గురైతే మెదడులో భావోద్వేగాలను నియంత్రించే హైపోతాల మాస్ వ్యవస్థపై వేడి ప్రభావం పడి ఉష్ణ విడుదల ఉత్పత్తి విడుదల మధ్య సమతుల్యం లోపిస్తుంది. ఫలితంగా కందర, నాడీ వ్యవస్థపైన ప్రభావం చూపుతుంది. దీని నివారణకు సరైన జాగ్రత్తలు తప్పనిసరి.

వడదెబ్బ ప్రమాదకరం..

వేసవిలో సంభవించే వ్యాధుల్లో వడదెబ్బ అతి ప్రమాదకరమైంది. మెదడులో ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ పని చేయకపోవడం వల్ల ఇది వస్తుంది. సాధారణంగా వ్యక్తి శరీరం ఉష్ణోగ్రత 98.4 డిగ్రీల ఫారెన్హీట్ కంటే ఎక్కువ అయితే (105 డిగ్రీల నుంచి 107 డిగ్రీల ఫారెన్ హీట్స్ వరకు) వడదెబ్బ వస్తుంది.

లక్షణాలు ఇలా..

రోగికి మొదట తలనొప్పి, తల తిరగడంతో పాటు కంటి చూపు పైన ప్రభావం కనిపిస్తుంది. రక్త పీడనం మామూలు కంటే ఎక్కువగా ఉంటుంది. శరీరం నుంచి ఎక్కువ చెమట కారుతుంది. ఈ సమయంలో వైద్యం అందకపోతే వ్యక్తి స్పృహ కోల్పోయి చనిపోయే ప్రమాదముంది.

చికిత్సలు..

చల్లని ప్రదేశంలోకి చేర్చి శరీరం మీద దుస్తులను తొలగించాలి. శరీరాన్ని తడిబట్టతో తుడిచి కప్పాలి. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులోకి వస్తుంది. శరీర ఉష్ణోగ్రత 101 నుంచి 102 డిగ్రీల ఫారెన్ హీట్‌కు తగ్గే వరకు ఇలా చేస్తూనే ఉండాలి. శరీర ఉష్ణోగ్రత మామూలు స్థితికి రాగానే వైద్యుడిని సంప్రదించి చికిత్స చేయించాలి.

పిల్లలపై శ్రద్ధ అవసరం..

ప్రత్యేక శిక్షణ తరగతులు, వేసవి శిబిరాలు, వేసవి సెలవుల నేపథ్యంలోనే వెలుస్తాయి. సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళ్లకుండా ఓ పట్టున వేసవి శిక్షణ తీసుకోవాలంటూ తల్లిదండ్రులు పట్టుబట్టి చేర్పు తుంటారు. డాన్స్, క్రీడలు తదితర వాటిపై పిల్లలు ఎక్కువగా మక్కువ కనబరుస్తున్నారు. ప్రతిరోజు 40 సెంటిగ్రేడ్లు దాటి ప్రతాపం చూపుతూన్న భానుడి సెగలకు పిల్లలు ఎంత నీడపట్టున ఉన్నా.. అస్వస్థతకు గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు, వేసవి శిబిరాలతో పిల్లలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పిల్లలు ఎండలను లెక్క చేయకుండా ఒక్కోసారి తల్లిదండ్రుల మాటలను బేఖాతరు చేసి మరీ ఆటలపై మక్కువ కనబరుస్తుంటారు. ఇదే సమయంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

ఎండలో బయటకు వెళ్లాల్సివస్తే నీళ్ల, గొడుగు తీసుకు వెళ్లాలి. నీరసంగా ఉన్న వారు, ముఖ్యంగా పిల్లలను ఎక్కువ సేపు ఎండలోకి వెళ్లనీయ కూడదు. ఎండలోకి వెళ్లాల్సి వస్తే తరచుగా నీళ్ల బాగా తాగాలి. అవసరం అయితే ఉప్పు, పంచదార కలిపిన నీటిని మజ్జిగ తీసుకోవాలి. పండ్ల రసాలు, కొబ్బరి బొండాల సేవించడం ఉపయోగకరం. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే వైద్యుడి వద్దకు తీసుకువెళ్లి తగిన చికిత్స అందించాలి. అవసరమైతే గూకోజ్, సెలైన్, ఫ్లూయిడ్స్ ఎక్కించాలి.

ఎండాకాలంలో రెండు నుంచి ఆరేళ్ల లోపు పిల్లలకు అరగంటకోసారి నీరు తాగించాలి. 2-4 ఏళ్ళ లోపు పిల్లలకు వేసవిలో సుమారుగా రోజుకు 12 నుంచి 14 గ్లాసుల నీరు తాగించాలి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు గంజిలో ఉప్పు కలుపుకొని తాగడం మంచిది వేసవి లో తెల్లని దుస్తులు, లైట్ కలర్ కాటన్ దుస్తులు ధరించడం మంచిది. అందరికంటే ముఖ్యంగా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ఎండలో బయటికి వెళ్లాల్సి వస్తే తలకు రుమాలు, టోపీలు, చలువ అద్దాలు మాస్క్ ధరించాలి మెడపై సూర్యరశ్మి పడకుండా టవల్స్ చుట్టుకోవాలి విధిగా వాటర్ బాటిల్ ఉంచుకోవాలి.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- అచంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

యువజన కాంగ్రెస్ స్త్రీలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడి దల రాము పిలుపునిచ్చారు. అచంపేట పొలిశెట్టిపల్లి గేటు దగ్గర శివాలయంలో ఆదివారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన 'ఐదు గ్యారెంటీలను యువజన కాంగ్రెస్ నేతలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని యువజన కాంగ్రెస్ శ్రేణులను కోరారు. రాబోయే ఎన్నికల్లో నాగర్‌కర్నూలు ఎంపీ అభ్యర్థి డా.మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించే లా ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా సోనియమ్మ ప్రభుత్వం ఉంటే మరింత రాష్ట్రాన్ని, దేశాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడం మంచిద న్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రిగా కుర్చీలో కూర్చుంటే చెప్పిన హామీలు తూచా తప్పకుండా అమలు పరుస్తారన్నారు. కావున మీరు నా ఎన్నికల్లో రాత్రి పగలు శ్రమించి, కష్టపడి చేసిన విధంగా ఈ ఎన్నికల్లో ప్రచారం చేసి డా.మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలన్నారు. మీరు కష్టపడి మెజార్టీని సాధించండి మీకు నాయకుడిని చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చాడు. డా.మల్లు రవి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్త లు ఇంటింటి ప్రచారం చేసి నాగర్‌కర్నూల్ పార్లమెంటు గెలిస్తే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని చేసి దేశ అభివృద్ధికి బాటలు వేయాల్సింది. యువత కాబట్టి యువజన కాంగ్రెస్ భవిష్యత్తు నాయకులుగా మంచి అవకాశం కాంగ్రెస్ పార్టీలో ఉంది. కాబట్టి కార్యకర్తలు పార్టీని బలోపేతం చేసి నాగర్‌కర్నూల్ పార్లమెంటు గెలిచి రాహుల్ గాంధీని బహుమతిగా ఇవ్వాల్సిందిగా కోరుతున్నా. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జి సురబీ, దీవెది ఖలీద్, స్టేట్ లీగల్ సెల్ చైర్మన్ చత్రు నాయక్, పార్లమెంట్ ఇంచార్జి వంగ భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు వెల్టూరి రేణయ్య, జిల్లా కార్యదర్శులు, నియజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఖాదర్, క్యామ, మల్లయ్య, నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



కందికొండ రామస్వామి ఆశయ సాధనకు కృషి చేయాలి

- తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఆనందచారి

నవతెలంగాణ-కందనూలు

సమ సమాజం కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని కమ్యూనిస్టుగా తన జీవితాంతం కొనసాగిన కందికొండ రామస్వామి ఆశయాన్ని ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలని తెలంగాణ సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి కే ఆనందాచారి అన్నారు. నాగర్‌కర్నూల్ ఆదివారం జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశం హాల్లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కారం అవార్డు సభ వనపట్ల సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ఆనందచారి మాట్లాడుతూ కందికొండ రామస్వామి స్మారక పురస్కారానికి ఎంపికైన డిమ్మి కథల రచయిత్రి స్ఫూర్తి కందివనంకు అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డు కింద పదివేల నగదు బహుమతి శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రం ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. అంతకుముందు కందికొండ రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు జీవితమంటే సమ సమాజం కోసం పేదల ప్రజల జీవితాల మెరుగు కోసం బడుగుల అభ్యున్నతి కోసం పోరాటం చేయడమే లక్ష్యంగా తన జీవితాంతం కృషి చేసిన గొప్ప మహనీయుడు కమ్యూనిస్టు రామస్వామి అని అన్నారు. కవికి కమ్యూనిస్టుకు దగ్గరి సంబంధాలు ఉన్నాయని ప్రజల కోసం వారు పోరాటం చేస్తే ప్రజల జీవితాలను తన కవితల ద్వారా కథల ద్వారా కళారూపాల ద్వారా ప్రదర్శిస్తూ సమాజ అభివృద్ధే లక్ష్యంతో కమ్యూనిస్టులు కవులు పనిచేస్తారని ఆయన వివరించారు. ప్రఖ్యాత రచయిత మాక్సింగోర్కి చెప్పినట్లు ఈ సమాజానికి నలుగురు అవసరమని కమ్యూనిస్టులు కవులు కళాకారులు శ్రామికులు సైంటిస్టులు మార్పు కోసం కృషి చేస్తారని ఆవర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసే వారే వీళ్ల అని ఉదాహరణ పూర్వకంగా తెలిపారు. ఇప్పుడున్న రాజకీయ నేపథ్యంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల మేలుకు పనిచేసే సమాజ అభివృద్ధి కోసం ఆలోచించాలని రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలని అప్పుడే రామస్వామికి ఘనమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు. ఆ దిశగా ఆయన స్ఫూర్తితో కవులు రచయితలు అందరు ప్రజాగొంతుకలై పని చేయాలని కోరారు. అవార్డు గ్రహీత కథా రచయిత్రి స్ఫూర్తి కందివనం రచించిన డిమ్మి కథలు సంచార కులాలైన బుడుగజంగాల నిరుపేద వర్గాల జీవితాల గోసల సారాంశమే డిమ్మి కథల సంపుటి అని ఆయన కొనియాడారు. ఈ అవార్డు రావడం ఆమెకు స్ఫూర్తిదాయకమని ఈ స్ఫూర్తితో ఇంకా మరిన్ని రచనలు చేయాలని ఆమెను అభినందించారు. విశిష్ట అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్ జీ మాట్లాడుతూ కందికొండ రామస్వామి ఇరవై ఒక్క సంవత్సరాలు కౌన్సిలర్‌గా, సింగ్ ల్ విండో డైరెక్టర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పనిచేసి అభ్యుదయ విలువలు చిత్తశుద్ధితో సమసమాజ సాధన కోసం కమ్యూనిస్టుగా తన జీవితాంతం కొనసాగాడని ఆయన అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు. నాగర్‌కర్నూల్ మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ రామస్వామి జీవితం ప్రజాపోరాటాలు త్యాగాలతో కూడుకున్నదని కార్మికులు, కర్షకుల ప్రజల సమానత్వ ఆశయాలకు అనుగుణంగానే ఈ డిమ్మి కథలు రచించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, ఐద్వా అధ్యక్షురాలు కందికొండ గీత, మార్క్సిస్టు ఉపాధ్యాయులు అబ్దుల్లా ఖాన్, కవి సామాజిక ఉద్యమకారులు ఎదిరెపల్లి కాశన్న, డి.రాములు కల్వకుల్ మద్దిలేటి, గౌస్ పాష, ముచ్చర్ల దినకర్ బోనాసి తిరుపతయ్య, మహ్మద్ ఖాజా, తదితరులు పాల్గొన్నారు.



మల్లలమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి : మల్లలమ్మ తల్లి కృపకు ప్రతి ఒక్కరు పాత్రులు కావాలని ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణ సమీపంలోని కైలాసం గుట్టపై మేదరి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన దేవాలయం వద్ద ఆదివారం జరిగిన బోనాల మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లలమ్మ తల్లి దేవాలయం నిర్మించడం అభినందనీయమన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫస్టియర్ సెమిస్టర్-1 పరీక్ష ఫీజు చెల్లించాలి

కందనూలు : నాగర్‌కర్నూల్ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్-1 పరీక్ష ఫీజు మే 6వ తేదీలోపు చెల్లించాలని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభ్యాసక సహాయ కేంద్రం సమన్వయకర్త వర్కాల శ్రీనివాసులు తెలిపారు. కాగా, పరీక్షలు మే 26 నుంచి జూన్ 1వ తేదీ వరకు జరుగుతాయని, మరిన్ని వివరాలకు కళాశాలలో లేదా 7382929779 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలుకుదాం

- జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలరాజ్


తిమ్మాజిపేట : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 23న తన సొంత జిల్లా నాగర్‌కర్నూల్‌కు వస్తున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలుకుదామని నాగర్‌కర్నూల్ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి దానం బాలరాజ్ అన్నారు. నాగర్‌కర్నూల్ పార్ల మెంట్ అభ్యర్థిగా 23న డాక్టర్ మల్లు రవి నామినేషన్ కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. నామినేషన్ దాఖలు చేయనున్నా నేపథ్యంలో నాగర్‌కర్నూల్ కాంసెన్సీ నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నామినేషన్ అనంతరం బిజినాపల్లిలో ముఖ్యమంత్రి బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పథకాలు అమలు పరుస్తుందని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామన్నారు.

పర్మిషన్ ఐదు లారీలు.. తరలింపు పది లారీలు

- లోడింగ్ వంగూర్‌లో ఉప్పునుంతల మీదుగా రవాణా
- కట్టడి చెయ్యటానికి జంక్కుతున్న అధికార యంత్రాంగం
- అసలు పాత్ర ఎవ్వరిది..? వెనుకున్న బడా నేతలు ఎవ్వరు..?
- ట్రాక్టర్లు కట్టడి చేసి లారీల్లో తరలింపుపై అనుమానాలు..?
- మండలాలు వేరైనా దుందుభి నది ఒక్కటేగా..?

నవతెలంగాణ - ఉప్పునుంతల





పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అయితేనెం భారీ వాహనాల్లో పరిమితికి మించి ఓవర్లోడుతో ఇసుకను తరలిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఉప్పునుంతల మండలం మొల్గరలో మైనింగ్, రెవెన్యూ అధికారుల ఎలాంటి పర్మిషన్ లేకుండా కొద్ది రోజులు అక్రమంగా భారీ వాహనాల్లో ఇసుకను తరలించారు. తరువాత అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడం వల్ల దానిని కొద్దీ రోజులు నిలిపేశారు. ఎన్నికలు అనంతరం మళ్లీ అదేతంతు కొనసాగించే దిశగా ప్రయత్నం చేస్తే ఉప్పునుంతల మండల కేంద్రంలో స్థానిక ప్రజలు మా రోడ్లు పాడైపోతున్నాయని వాహనాలు ఆపి నిలదీశారు. దాంతో ఇసుక రవాణా నిలిపివేశారు. కాంగ్రెస్ అధికార పార్టీ వాళ్లే అడ్డుపడుతున్నారని గ్రహించి అనంతరం వంగూరు మండలం వైపు కన్నేశారు. ఇసుక మాఫియా కొద్దీ రోజులు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా సాగిస్తే కల్వకుర్తి పట్టణంలో పోలీసులు లారీలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. అప్పటి నుండి కొద్దిరోజులు విరామం తీసుకుని మళ్లీ వంగూర్ మండలం ఉల్పరలో లోడింగ్ మొదలు పెట్టారు. ఐదు లారీలకు రెవెన్యూ పర్మిషన్ పొంది 15 లారీలల్లో పరిమితికి మించి ఓవర్ లోడ్‌తో ఉప్పునుంతల మండల కేంద్రం నుండి అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలకు ఒక్కో లారీ దూరాన్ని బట్టి 35వేల నుండి 40వేల వరకు విక్రయాలు జోరందుకున్నాయి. పర్మిషన్లు ఒక లారీపై తీసుకొని వాటిని చెరిపేసి మరో లారీ నంబర్లను అక్కడ చేర్చి దర్జాగా ఇసుక తరలిస్తున్నారు. దీనిపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైందని తెలుస్తుంది. అంతేకాకుండా రెవెన్యూ అధికారులు రాసిచ్చిన పర్మిషన్ పత్రాల్లో ఒకటి రెవెన్యూ కార్యాలయంలో మరొకటి పోలీస్ స్టేషన్లో ఒకటి ఇసుక తరలించే వాహనంలో భద్రపరచాలి. కానీ చట్టానికి విరుద్ధంగా పోలీసులకు ఇవ్వాల్సిన పత్రాలు కూడా వాహనాల్లోనే ఉండటం ఆశ్చర్యపడాల్సిన విషయం అంటే ఏ స్థాయిలో అక్రమ ఇసుక దందా కొనసాగుతుందో ఇట్టే అర్థమయిపోతుంది. ఇది ప్రభుత్వ అధికారులు షేమ్ భావించాల్సిన విషయం. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రెండు మండలాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దెబ్బ తగలడానికి ఏ రాయి అయితే ఏముంది ఏ మండలం నుండి ఇసుక తరలిస్తే ఏముంది దుందుభినది ఒక్కటేగా భూగర్భ జలాలు అడుగంటిపోయి ఇబ్బందులకు గురికావడానికి అంటూ ప్రజలు కామెంట్ చేస్తున్నారు.

జంక్కుతున్న అధికారులు..

వంగూర్ రెవెన్యూ శాఖ నుండి అనుమతులు పొంది ఉప్పునుంతల రెవెన్యూ, పోలీస్ కార్యాలయాల ముందు నుండే ఓవర్ లోడ్‌తో సమయపాలన లేకుండా వెళ్తున్న వాహనాలను కట్టడి చెయ్యటంలో అధికారులు జంకుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. గృహ నిర్మాణాల అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తే పోలీసులు పట్టుకొని భారీ జరిమానాలతో కోర్ట్ కేసులు నమోదు చేస్తున్నారు. కానీ ఇంత పెద్ద మొత్తంలో పరిమితికి మించి ఓవర్ లోడ్‌తో లారీల్లో ఇసుక తరలిపోతుంటే ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

అసలు పాత్ర ఎవరిది..? వెనుకున్న బడా నేతలు ఎవరు..?

ఇంత పెద్ద మొత్తంలో భారీ వాహనాల్లో ప్రతినిత్యం వాహనాల్లో ఇసుక తరలిపోతుంటే పట్టించుకోకపోవడం వెనుక ఉన్న అసలు మర్మమేంటని అసలు ఎవరి పాత్ర ఉంది..? వాటి వెనుక ఉన్న బడా నేతలు ఎవరంటూ..? ప్రజలు సందిగ్ధంలో పడ్డారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం ట్రాక్టర్ల ద్వారానే ఇసుక తరలిపోయింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం కట్టడి చేస్తుందనుకుంటే అంతకుమించి ఇసుక భారీ వాహనాల్లో తరలిపోతుందని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో అసలు పాత్ర ఎవరిది..? దీని వెనుకున్న బడానేతలు ఎవరని..? ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ట్రాక్టర్లు కట్టడి చేసి భారీ వాహనాల తరలింపు పై అనుమానాలు..

స్థానిక చోట మోట నేతలు ట్రాక్టర్ల ద్వారా దుందుభి నది నుండి ఇసుక తరలిస్తుంటే వాటిని నిలిపేసి ప్రస్తుతం భారీ వాహనాల ద్వారా ప్రతినిత్యం ఇసుక తరలిపోతుంటే దీని వెనుక రాష్ట్రస్థాయి నేతల కనుసన్నుల్లోనే ఈ తతంగం అంతా కొనసాగుతుందని ప్రజలు పలు రకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే నిజమైతే దాదాపు కొద్ది రోజుల్లోనే దుందుభినది లూటీ కావడం ఖాయమని చుట్టుప్రక్కల ప్రజలు ఇల్లు నిర్మించుకోవాలంటే ఇసుక కొరత ఏర్పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మా ప్రకృతి సంపదను కొల్లగొట్టి స్థానికేతరులు సొమ్ము చేసుకోవడం సరైన పద్ధతి కాదని దుందుభినది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు వాళ్ళ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.

మన ఊరు మన ఇసుక ప్రభుత్వ పాలసీ ఎక్కడ..?

గ్రామాల్లో వేసవి కాలంలో చిన్న పెద్ద ఇళ్ల నిర్మాణానికి ఇసుక అవసరం ప్రభుత్వం కొత్త ఇసుక పాలసీ తీసుకొచ్చి తక్కువ ధరలో ఇంటివద్దకే ఇసుక పంపిణీ కొనసాగుతుంది అని చెప్పారు.కానీ ఇప్పటి వరకు రేపు మాపు అంటూ వర్షాకాలం సమీపిస్తుంది కానీ నేటి వరకు ఆ పాలసీ అమలు దిశగా ప్రయత్నం లేదు.కానీ భారీ వాహనాల్లో ప్రతి నిత్యం నియోజకవర్గ వ్యాప్తంగా తరలిపోతుంది ఒక్కో లారీకి 35 నుండి 40 వేలు ధర నిర్ణయించారు. కానీ ఒక్క ట్రాక్టర్ అవసరమున్న చిన్న ఇల్లు లేదా ప్యాచ్ వర్క్ చేసుకునే పేదల పరిస్థితి ఏంటని ప్రజలు మండిపడుతున్నారు.అయ్యా ప్రభుత్వ ఇసుక పాలసీ ఎక్కడ అంటూ..ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా బడా బాబులకు కొమ్ముకాయకుండా ప్రభుత్వ పాలసీ విధానాన్ని అమలు చేసి పేద ధనిక తేడా లేకుండా అందరికీ అందుబాటులో ధర ఉండే విధంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



మక్తల్ : మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో పడమటి ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో కొత్త నూగయ్య రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరిప్రారంభించి మాట్లా డుతూ వేసవిలో దాహం తీర్చడం మహా పుణ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు గుప్త, శ్రీనివాస్ గుప్త, జగదీష్ గుప్త, సూర్యనారాయణ గుప్త గార్లు మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఎంపీ అభ్యర్థిగా బొదిగెలి శ్రీనివాస్..?



మరికల్ : మహబూబ్ నగర్ పార్లమెంటు బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థిగా నారాయణ పేట జిల్లాకు చెందిన బొదిగెలి శ్రీనివాస్‌ను ప్రకటించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో నారాయణపేట నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా పోటీ చేసిన అనుభవంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ఆయనకు సానుకూల అంశం. నాలుగు జాతీయ పార్టీల పోటీతో బహుజనుల ఓట్లు భారీగా చీలిపోయే అవకాశం ఉంది. ఇదే చీలికతో ప్రధాన పార్టీలకు ఇబ్బంది కలిగించే అవకాశం లేకపోలేదు. మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలో బహుజన కులాల ఓట్లే అభ్యర్థుల గెలుపును నిర్ధారిస్థాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకుగాను బహుజనులు అయినా ఎస్సీ,ఎస్టీ, బీసీ కులాలు ఆలోచించి బహుజన రాజ్యం దిశగా బహుజనులు పాలితులు కావాలని ఆలోచిస్తున్నట్లు వినికిడి.

కాంగ్రెస్‌లో చేరిక



క్రిష్ణా : మండలంలోని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఐనాపూర్ గ్రామం నుంచి 20 మంది కున్సీ, గ్రామం నుంచి 20 మంది, కృష్ణ గ్రామం నుంచి 15 మంది బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు విసిగిపోతున్నారని అన్నారు. బీజేపీ మతం, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త తేడా లేకుండా సమన్వయంతో పనిచేసి మండలంలో పార్టీని తిరుగులేని శక్తిగా ఎదగడానికి అందరూ కంకణబద్దులై పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె సురేష్, ప్రభాకర్ రెడ్డి, సిద్ధప్ప మాస్టర్, అన్వర్, ఆంజనేయ గౌడ్, శివ కుమార్ తదితరులు ఉన్నారు.

డీజిల్ లేక నిలిచిన.. మున్సిపాలిటీ ట్రాక్టర్



గట్టు : డీజిల్ లేక గత రెండు రోజుల నుంచి చెత్త సేకరణ గ్రామాలలోని మున్సిపల్ కార్మికులు బంద్ చేశారు . గట్టు మండలంలోని మాచర్ల గ్రామంలో దాదాపు 5000 మంది పైగా జనాభా. గ్రామంలో ప్రతిరోజు మున్సిపాలిటీ కార్మికులు గతంలోని ఉన్న పంచాయతీ కార్యదర్శి చెత్త సేకరణ చేసి ఒకచోట పెట్టి దానిని డాక్టర్ తో తీసుకువెళ్లి డంపింగ్ హెడ్ వేసేవారు ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శి మున్నే నాయక్ వారానికి నాలుగు లేక ఐదు రోజులు మాత్రమే చెత్త సేకరణ చేస్తున్నారు. కార్మికు లను అడిగితే కి డిజిల్ కి డబ్బులు లేవని కార్మికులు తెలిపారు. ఈ విషయాన్ని స్పెషల్ అధికారి కొండారెడ్డికి, ఎంపీడీవో చెన్నయ్యకు చెప్పిన పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు.పెద్ద గ్రామాల్లో ప్రతిరోజు చెత్త సేకరిస్తేనే అంతంత మాత్రం నీటిగా ఉంటుందని, వారానికి నాలుగు, ఐదు రోజులకు ఓ సారి చెత్తసేకరణ చేస్తే ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోతుంది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి విన్నవించిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోజు గ్రామంలో చెత్తసేకరణ చేపట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.కొండయ్య



మక్తల్ : బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.కొండయ్య అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని బీ.కొండయ్య నివాసంలో బీజేపీ టౌన్ అధ్యక్షుడు బాయికాటి రాజశేఖర్ రెడ్డి లక్ష్మణ్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య నాయక త్వంలో మక్తల్ రూరల్ , అర్బన్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ దేశంలో మోడీ హవ నడుస్తుందని, ఎక్కడ చూసినా పల్లెల్లో ఎవ్వరికి అడిగిన మోడీకే తమ ఓటు అంటున్నారని పాలమూరు గడ్డ పైన బీజేపీ ఎంపీ అభ్యర్థి డీ.కే.అరుణ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. గెలిచే స్థానానికి కార్యకర్తలు మరింత గట్టిగా పని చేయాలని ప్రస్తుతం సోషల్ మీడియాలో కార్యకర్తలు ఒకటి గమనించాలి పాలమూరు గడ్డపై ఒక కాంగ్రెస్ పాలమూరు పార్ల మెంట్ అభ్యర్థి కోసం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాదాపు నాలుగుసార్లు పాలమూరుకు రావడం జరిగిందని, దీన్ని కార్యకర్తలు గమనించాలన్నారు. అరుణమ్మను ఎదిరించే శక్తి ఎవరికీ లేదని, బీజేపీ చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసి గడపగడపకు తిరిగి ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రబారి బాల్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి , బీజేపీ సీనియర్ నాయకులు కల్లూరు నాగప్ప, సుకన్య శేఖర్ , దేవరింటి నరసింహారెడ్డి , రేణుక , నరసింహ , మండల అధ్యక్షుడు , ప్రధాన కార్య దర్శులు బొంబాయి లింగం నరేందర్, శ్రీకాంత్ , బీజేవైఎం నాయకులు నరసింహ, రాజు గౌడ్, కృష్ణమూర్తి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపానకం ధ్వంసం

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని గాజులయ్య తండాలో ఆదివారం నారాయణపేట ఎక్సైజ్ పోలీసులు పక్క సమాచారంతో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పొపక్ నాయక్ ఇంట్లో రెండు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. నూరు లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎం.అశోక్ కుమార్ తెలిపారు. పోపట్ నాయక్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఎక్కడైనా సారా తయారు చేస్తున్నట్లు విక్రయిస్తున్నట్లు తెలిస్తే ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.



ఆకలి,దప్పులతో.. అలమటిస్తున్న మూగజీవాలు

- పశుగ్రాసం , నీటి కొరత
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో పశుపోషకులు
- రోజురోజుకు తగ్గుతున్న పశుసంపద

ఉండవల్లి : ఆకలి,దప్పులతో మూగజీవాలు అలమటి స్తున్నాయి. మూగజీవాల గోస తమకేమీ పట్టనట్లుగా ప్రభుత్వాధికారులు, పాలకులు వ్యవహ రిస్తున్నారు. మూగజీవాలు ఆకలి, దప్పికలను తీర్చుకునేందుకు నానా అవస్థలు పడుతున్న పరిస్థితి . పశువులను కాపాడు కునేం దుకు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంలో జీవాలకు పశుగ్రాసం నీటి వసతులు, షెడ్లు సౌకర్యాలు లేకపో వడ ంతో పశువులను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడా ల్సి వస్తుంది. పశు సంపద కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వా లా పై ఉన్న పట్టించుకోకపోవడంతో పశు సంపద రోజు రోజుకు తగ్గిపోతుంది. మండలంలో ఒకప్పుడు గ్రా మాలు పశుసంపదతో కలకల్లాడివి. సేంద్రియ ఎరువులు వేసి సమృద్ధిగా పంటలు పండించేందుకు అవకాశంగా ఉండేది. ప్రస్తుతం మండలంలో దాదాపు పదివేల పశువులు, గొర్రెలు , మేకలు, పందులు కోళ్లు తదితర జీవాలు దాదాపు 50వేలు ఉన్నట్లు అధికారుల అంచనా. ప్రతి సంవత్సరం ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య చికిత్సలు అందిం చడం తప్పా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. పశువులకు పశు గ్రాసం, షెడ్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

నీటితోట్లు, షెడ్లు ఏర్పాటు చేయాలి..

ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పశువుల కోసం నీటి తొట్లు, షెడ్లను ఏర్పాటు చేసి పశు సంపదను కాపాడాలని రైతులకు కోరుతున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పశు సంపదను బట్టి పశుగ్రాస పంపిణీ చేయాలని, లేనిచో పశు వులను కలేబరాలకు తరలించే అవకాశాలు లేకపోలేదని రైతులు పేర్కొంటున్నారు. పశువుల సంరక్షణకు అధికా రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో కృష్ణ, తుంగభద్ర నదులలో నీళ్ల లేక గొర్రెలు, మేకలు, పశువులు నీటి కొరత ఏర్పడింది. వైద్య ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి పశు వులపై తగు జాగ్రత్త తీసుకునేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

పశుగ్రాసంను సరఫరా చేయాలి..

కరువు పరిస్థితి పశువు ఉన్న ప్రతి రైతుకు పశుగ్రాసం దాణ, పశుగ్రాసం వంటివి సరఫరా చేసి పశువులను కాపా డాలని రైతులు కోరుతున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం మూగజీవాలను పట్టించుకోవడంలో ప్రభు త్వాలు విఫలమయ్యాయని పలువురు విమర్శిస్తున్నారు.

వాణిజ్య పంటలసాగుపై రైతుల ఆసక్తి..

రైతులు వాణిజ్య పంటలపైనే ఆసక్తి చూయిస్తు ండటంతో పశువులకు పశుగ్రాసం కొరత ఏర్పడింది. రైతులు ఆధునిక యుగంలో యంత్రాల ద్వారా వ్యవసా యంపై శ్రద్ధ వహించడంతో పశువుల సంఖ్య తగ్గిపోతుంది. వ్యవసాయంలో రసాయన ఎరువులు వాడడం, పంటల దిగుబడి తగ్గి నష్టాల పాలవుతున్న పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సేంద్రియ ఎరువుల వాడకం పెంచడంతో పాటు పశు సంపదను కాపాడటంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు అధికారులు తగు చర్యలు తీసుకొని పశు సంపదను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పశుసంపదను కాపాడాలి..

పశు పోషణ భారమైంది. పశువులకు అమ్ముకొని యంత్రాల పై సాగు చేస్తున్నం. పశు సంపదను కాపాడే ందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పశు సంపద తగ్గిపోతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పశు పోషణ కోసం ప్రతి రైతుకు రూ.10 లక్షల చొప్పున ఆర్థికసాయం అందించాలి.

- వెంకటేశ్వర్లు , రైతు

దిష్టిబొమ్మలా.. ఆర్టీసీ బస్టాండ్

- కిటికీలు ధ్వంసం, ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి
- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు



ఊట్కూర్ : దాదాపు 15 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారింది. వినియోగంలో లేకపోవడంతో ఇటు ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కోసం లక్షల రూపాయలు వేచించి నిర్మించిన బస్టాండ్ వినియోగంలో లేకపోవడంతో ఆర్టీసీ నిధులు వృథాగా మారాయి. ఇటు ప్రయాణికులకు ఉపయోగం లేకుండా పోయిందని మండల ప్రజలు, ప్రయాణికులు పేర్కొం టున్నారు. జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రమైన ఊట్కూర్ చెక్ పోస్ట్ దగ్గర దాదాపు గత 15 సంవత్సరాల క్రితం ప్రయాణికుల సౌకర్యం నిమిత్తం మక్తల్ రోడ్డుకు పక్కన ఆర్టీసీ బస్ బస్టాండ్ నిర్మించారు. నిర్మించిన కొన్ని రోజులు బస్టాండ్‌లో బస్సుల రాకపోకలు కొనసాగాయి. దాదాపు 15 సంవత్సరాల నుంచి నిరుపయోగంగా మారింది బస్టాండ్ కు ఉన్న కిడికీలు పూర్తిగా పడిపోయాయి బస్టాండ్ బస్సుల రాక పోకలు లేకపోవడంతో దిష్టిబొమ్మలా మారిందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఊట్కూర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రయాణికులు వర్షాకాలంలో ఎండాకాలంలో చెట్లచాటున.. టీ డబ్బాల చాటున బస్సుల కోసం నిరీక్షించి రాకపోకలు కొనసాగిస్తున్నారు. బస్టాండ్ నిరుపయోగంగా మారడంతో నిత్యం ఇబ్బందులు తప్పడం లేదని ప్రయాణికులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా నిరుపయోగంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ చుట్టూ దాదా మూడు నెలల క్రితం ప్రహరీ నిర్మించారు.. మరో పక్క ఆర్టీసీ అధికారులు చెక్ పోస్ట్ దగ్గర బస్టాండ్ నిర్మించడంతో ఊట్కూర్‌కి దాదాపు ఒక కిలోమీటర్లు దూరంలో ఉండడంతో అప్పట్లో బస్టాండ్ కు ప్రయాణికులు, ప్రజలు వెళ్లడానికి ఆసక్తి చూపలేదు. ఏది ఏమైనా ప్రజలకు నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రయాణికులు , ప్రజల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులు, పాలకులపై ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

బీరలింగేశ్వరస్వామి ఆలయంలో.. ప్రత్యేక పూజలు



ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని ధరూర్ కట్ట బీరలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదిగొండ గోత్రం వారి బండారు పెద్ద దేవుళ్ల మహోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగర నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,పాత పాలెం ఆనంద్ గౌడ్,ఎల్లప్ప, కుర్వ శ్రీనివాసులు, డి.ఆర్.శ్రీధర్, నాగేంద్ర యాదవ్,జమ్మిచేడు ఆనంద్, మద్దిలేట్టి,కుర్వ కిష్టన్న,లోకన్న,ఎంటికల హన్మంతు, జమ్మిచేడు రాము, గుంతబాయి శ్రీను,రాము యాదవ్, మర్లబీడు శివారాజు, నర్సింహులు, తిప్పన్న , కన్వీనర్ బుచ్చిబాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు మల్దకల్,అడవి ఆంజనేయులు, బారాస ఆంజనేయులు, వెంకటేష్, కృష్ణ, రాము, పెద్ద నరసింహులు, చిన్న నరసింహులు రంగన్న, జైపాల్, పరుష రాముడు, మునెప్ప వెంకట్ రాములు, రామాంజనేయులు, కృష్ణ,వెంకటేష్, రంగస్వామి, నాగరాజు, అంజి, రంగస్వామి, లక్ష్మన్న, నేతన్న, అశన్న, గొర్ల తిమ్మప్ప, విజయ్, వీరన్న, నాగేష్, దొడ్డన్న, తదితరులు పాల్గొన్నారు.




లక్కీడీప్ ద్వారా విద్యార్థుల ఎంపిక

నారాయణపేటటౌన్ : ఏప్రిల్ 25 గురువారం ఉదయ10 గంటలకు తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల నారాయణపేటలో 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి మైనారిటేతర ప్రవేశాల కోసం ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు తల్లిదండ్రులు, అధికారుల సమక్షంలో నారాయణపేట బాలుర, మక్తల్ బాలికలకు సంబంధించిన లక్కిడిప్ తీయనున్నట్లు ఎంఏ రషీద్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, ఖాజా బాహుద్దీన్ ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త, ఖాజా మహబూబ్ ఖాన్ నారాయణపేట బాలుర గురుకుల పాఠశాల, మక్తల్ ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా పాల్గొనాలని కోరారు.

వివాహ, గృహప్రవేశ, శుభాకార్యాల్లో.. ఎమ్మెల్యే సతీమణి, నాయకులు





ధరూర్ : మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి నాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ ధరూర్ మండల మార్లవీడు గ్రామంలో గ్రామానికి చెందిన వీరేశ్ వెడ్స్ పల్లవి వివాహ వేడుకల్లో జాతీయ కాంగ్రెస్ కేకేసీ ధరూర్ మండల అధ్యక్షుడు సీ.రాముడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీమణి వెంబడి పీఏసీఎస్ చైర్మన్ సుభాన్, దరూర్ జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ సర్పంచ్ మజీద్, నవీన్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

కాంగ్రెస్ పార్టీ అసాధ్యమైన హామీలు ఇచ్చి మోసం : బీఆర్ఎస్

పెంట్లవెల్లి : కాంగ్రెస్ పార్టీ అసాధ్యమైనటువంటి మోసపూరితమైన హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలో ఆదివారం బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, అభిలాష రావు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మండలంలోని పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇచ్చిన ఏ యొక్క హామీని అమలు చేయలేకపోయిందని అన్నారు. జరగబోయే ఎంపీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మన ప్రాంతాల్లో ఉండేటటువంటి యువతకు నిరుద్యోగం నుంచి విముక్తి కలిగిస్తానని , పరిశ్రమలు వివిధ రంగాలలో మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. నన్ను గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే ఒక సాధారణమైన రైతు , హమాలీ పార్లమెంటుకు వెళ్లినట్టేనని అన్నారు. ప్రజల గొంతుకనై పార్లమెంటులో పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పోతుల వెంకటేశులు, జెడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్, ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, మండల ఫాక్స్ చైర్మన్ విజయ రామారావు, మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్లా, మల్లేశ్వరం గ్రామ ఎంపీటీసీ ఈశ్వరి నరసింహ, సీనియర్ నాయకులు రఫీ , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

